
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(3), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

# సకల 'కళా ప్రపూర్ణ' డా॥ఊటుకూరి లక్ష్మీ కాంతమ్మ

డా. కె. కరుణశ్రీ
డి. కె. ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం)
నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
9441540317

"ఊటుకూరి లక్ష్మీ కాంతమ్మకు తెలియని, లక్ష్మీ కాంతమ్మను తెలియని ఆంధ్ర రచయిత్రి ఎవరయినా ఉంటే ఆమె దేశానికి తెలియని రచయిత్రి అని చెప్తే తప్పులేదు"

-ఆరుద్ర

ఊటుకూరి లక్ష్మీ కాంతమ్మ తెలుగు వారందరికీ సుపరిచితులు, వీరేశలింగం అనుచరులు, మధురకవి, గౌతమీ గ్రంథాలయ వ్యవస్థాపకులైన నాళం కృష్ణారావు తనయ. తొమ్మిది మండువా లోగిలి గల నాళం వారి ఆడపడుచు. ఏలూరు లోని జమీందార్లు మోతేవారి దౌహిత్రి, చీరాలలో పేరు ప్రతిష్టలున్న ఊటుకూరి వారి కోడలు. ఒక తరం ఆంధ్ర రచయిత్రులందరికీ ఇష్టమైన అత్తగారు. లక్ష్మీ కాంతమ్మ, ఎం.ఏలు, పి.హెచ్.డీలు చేయకపోయినా, అధ్యాపక వృత్తిని చేపట్టకపోయినా తనదైన స్థానాన్ని, సాహిత్యరంగంలో ఉపన్యాస ప్రక్రియలో సంపాదించుకొన్నారు. ఆమె ఉపన్యాసాల కోసం విశ్వ విద్యాలయాల నుంచి కూడా ఎనెన్నో ఆహ్వానాలు, ఎన్నెన్నో స్వాగతాలు, తండ్రి నుంచి సంక్రమించిన సాహితీ వారసత్వంతో, సమకాలీన కవి పండితుల సహచర్యంతో లక్ష్మీ కాంతమ్మ 'సాహితీ రుద్రమ'గా పేరుపొందింది. తనకు లభించిన ప్రశంసలను పూర్వజన్మ సుకృతంగా భావించే ఊటుకూరి లక్ష్మీ కాంతమ్మ 1917 డిసెంబర్ 25న జన్మించారు. 'సాహితీ రుద్రమ' అని దేవులపల్లి రామానుజరావు చేత, 'సంగీత విద్రుమ' అని ఆరుద్ర చేత కీర్తించబడ్డ లక్ష్మీ కాంతమ్మ కళాప్రపూర్ణ బిరుదాంకితురాలు, ఉభయభాషాప్రవీణ, స్వర్ణ కంకణ గ్రహీత, కనకాభిషిక్త, విద్వత్కవయిత్రి, ఆంధ్ర సరస్వతి. "నా జీవితమే ఒక తెరచిన పుస్తకం. ఈ తెరచిన పుస్తకంలో ఏ పుట తెరచి అవలోకనం చేసినా ఏదో ఒక అంశం ప్రత్యక్షం అవుతూనే వుంటుంది" అని లక్ష్మీ కాంతంగారన్నట్టు ఆమె జీవితం ఆమె కాలం నాటి సామాజిక, సాహిత్య చరిత్రే. లక్ష్మీకాంతమ్మ ఏదో ఒక రంగానికే పరిమితం కాక ఉపన్యాసకురాలిగా, సాహితీ రుద్రమగా, సంగీత విద్రుమగా, జాతీయోద్యమకారిణిగా, అహింసా మూర్తిగా, మహిళాభ్యుదయవాదిగా, ధర్మప్రచార భారతిగా, గృహిణిగా బహుముఖ రంగాలలో విశేష ప్రతిభాశాలి.

## ఉపన్యాసకురాలిగా:

రాజమహేంద్ర వరంలో సత్యాగ్రహోద్యమకాలంలో అప్పటి కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ కాంతమ్మను పిలిపించి, ఆ ఉద్రిక్త వాతావరణంలో, అసంఖ్యాక, జన సాగర సందోహం మధ్య, బల్ల ఎక్కించి, నిల్చోబెట్టి 'అమ్మాయి! చెప్పవే

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(3), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

అనేవారు! ఆ జన సముద్రాన్ని చూస్తుంటే ఆమెకు ఆవేశమూ, ఆనందమూ కల్గి, గళం విప్పి, ప్రసంగిస్తూ మధ్య మధ్య సత్యాగ్రహం పాటలూ, భక్తి కీర్తనలూ, గొంతెత్తి పాడుతూ ఉపన్యసిస్తుంటే జనం సంతోషంతో చప్పట్లు కొడ్తూ ఒక అరగంట చెప్తే మరో అరగంట చెప్పమనేవారు. ఇలా ఊపిరి సల్పని సత్యాగ్రహ సమర సంరంభోద్రేక ప్రసంగాలతో లక్ష్మీ కాంతం గారి సేవా జీవితం 12 సంవత్సరాల ప్రాయం నుంచే ప్రారంభమైంది. అప్పటి నుంచి అవిశ్రాంతంగా ఆంధ్ర దేశమంతటా అన్ని రంగాల్లో ఉపన్యాసాలిస్తూ, వీణా కచేరీ చేస్తూ, మహిళాభ్యుదయానికి పాటు పడ్తూ గడిపిన జీవితం లక్ష్మీ కాంతమ్మది.

ఉపన్యాస ప్రక్రియలో తనదైన శైలిని సంతరించుకోవడం వల్ల కాలేజీలు, విశ్వ విద్యాలయాల నుంచి ఎన్నెన్నో ఆహ్వానాలు అందేవి. ఒక్క ఉపన్యాసానికి వెళ్తే చుట్టు ప్రక్కల పది ఉపన్యాసాలు ఇవ్వమనేవారు. ఆమె ఉపన్యాసం చెప్తున్నంత సేపూ విశ్వ విద్యాలయ విద్యార్థులు నోట్సు కూడా రాసుకునేవాడు. మూడు గంటలపాటు ఆమె ఉపన్యాసాలు కొనసాగినా విసుగు లేకుండా నిశబ్దంగా నిల్చొనైనా వినేవారు. ఒకసారి ఆంధ్ర విశ్వ విద్యాలయం వారి సాంస్కృతికోత్సవాలలో మహిళాభ్యుదయోత్సవానికి ఉపన్యాసకురాలిగా లక్ష్మీ కాంతమ్మ వెళ్ళినప్పుడు అక్కడి విద్యార్థులు అమెను అల్లరి పెట్టాలని ప్రయత్నించినా ఆమె ఉపన్యాస ప్రతిభకు ముగ్ధులై మూడు గంటలపాటు ఆమె ఉపన్యాసాన్ని శ్రద్ధతో విన్నారు. ''ఆ. ఆడవాళ్ళ సభకు వెళ్ళేదేమిటిలే అని చుట్టూ వున్న యూనివర్శిటీ క్వార్టర్సులో బద్ధకంగా పడుకున్న మహానుభావులంతా మైకు బద్దలుకొట్టే శక్తితో లక్ష్మీ కాంతమ్మ ఉపన్యసిస్తుంటే వందల సంఖ్యలో అక్కడికి వచ్చి ఆ ఉపన్యాసాన్ని ఆసాంతం విన్నారు. అదే ఆమె ఉపన్యాస ప్రతిభ. అందుకే నండూరి కృష్ణమాచార్యులు గారు ''ఆమెతో పోటీ పడే రచయిత్రులు యావదాంధ్రలో పలువురు ఉద్భవించవచ్చు. అయితే ఆమె వంటి ఉపన్యాసకురాలు బహుశ: కొన్ని తరాలు గడిస్తే గాని ఆంధ్రభూమిలో అవతరించకపోవచ్చు. ఆమె కంఠంలో బ్రహ్మ దేవుడు దేవ దుందుభి అమర్చినట్లు తోస్తుంది.'' అన్నారు.

**సాహితీ రుద్రమగా:**

కాకతీయ యుగంలోని రాణీ రుద్రమ కత్తి గాంధీయుగంలోని లక్ష్మీ కాంతమ్మ గారి కలంగా పరిణమించినట్లు సమకాలీన కవులు భావించేవారు. అందుకే దేవులపల్లి రామానుజరావు గారి చేత ''సాహితీ రుద్రమ'' అని బిరుదు పొందారు. ఆమె రచనల్లో ఆమెకు అత్యంత పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టిన గ్రంథం 'ఆంధ్ర కవయిత్రుల చరిత్ర. ఆమె పుట్టి పెరిగిన వాతావరణం, తమ ఊరి వాడైన వీరేశలింగం కవుల చరిత్ర ఆమె రచించిన రచయిత్రుల చరిత్రకు దోహదం చేసింది. తెలుగు భాషా సమితివారు నిర్వహించిన గ్రంథరచనా పోటీలో 'ఆంధ్రకవయిత్రుల చరిత్ర' ప్రథమ బహుమతి పొందింది. తన కవుల చరిత్రలో ఐదువందల మంది కవుల జీవితాలను వెలుగులోకి తీసుకొచ్చిన కందుకూరి వీరేశలింగం ఎందుచేతో ఐదారుమంది కవయిత్రులను మాత్రమే పేర్కొన్నారు. లక్ష్మీకాంతం గారి 'ఆంధ్రకవయిత్రులు' గ్రంథంలో 264 మంది కవయిత్రులు వెలుగులోకి వచ్చారు. చదువుకునే వయస్సులో క్లాస్ రూముకి ఎవరైనా వస్తే అధిక్షేపణా పూర్వకమైన తేటగీతి పద్యాలు ఆశువుగా చెప్పేది. లక్ష్మీ కాంతమ్మ గారి, సాహితీ వ్యాసాలు మొదట 'కృష్ణ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(3), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

కుమారి' అన్న పేరుతో ప్రచురింపబడేవి. రచనల్లో చిన్నవి గృహలక్ష్మి పత్రికలోనూ, సాహిత్యాత్మకమైన రచనలు 'భారతి' లోనూ ప్రచురింపబడేవి.

ఆకాశవాణిలో భక్తి కీర్తనలు అన్న అంశం మీద ప్రసంగిస్తూ ఉన్నప్పుడు నేనే ఎందుకు భక్తి కీర్తనలు రాయకూడదు. అని భావించి 'నీలో మధురిమమ్ము నేనై" అనే కీర్తనను రచించి ఆలపించారు. అప్పటి నుండి కొన్ని భక్తి కీర్తనలు రచించారు. వాటిలో కొన్ని 'క్రాంతి శిఖరాలు' అనే మకుటంతో ప్రచురించారు.

విజయవాడలోని దుర్గాదేవిపై 'దుర్గాస్తవతారావళి' అనే లఘు కావ్యాన్ని రచించారు. ఆర్యవైశ్య సంఘం వారి పోటీ మేరకు కన్యకా పరమేశ్వరి మీద సుప్రభాత రచనను కూడా చేసి, దాన్ని తన కుమార్తెతో కలసి గానం కూడా చేశారు. 'ఒక చిన్ని దివ్వె' అన్న గేయ కవితా ఖండ కావ్యాన్ని రచించి ప్రచురించారు. మహిళలపై ఏదైనా కావ్యం రాయాలన్న ఆలోచనతో 'మహిళా విక్రమ సూక్తము' అనే గ్రంథాన్ని రచించారు. మగువ మాంచాల స్ఫూర్తితో రచించిన 'నా తెలుగు మాంచాల' కావ్యానికి తెలుగు విశ్వ విద్యాలయం అవార్డు లభించింది. 'లజ్జా కిరీట ధారణి' కావ్యంతో పాటు హిందీ కవితలను "సుదుక్తి మంజరి' అనే మకుటంతో అనువదించారు. ఇవే కాక 'కన్యకమ్మ' అనే వ్యంగ్య పద్య కావ్యాన్ని ఆరుద్ర గారి కూనలమ్మ పదాలు ప్రేరణతో రచించారు. 1953 నుండి 1988 వరకు లక్ష్మీ కాంతమ్మ ఇరవై కావ్యాలు ప్రచురించారు. ఈమె రచనలు బెంగుళూరు విశ్వ విద్యాలయంలో, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పాఠ్యాంశాలుగా నిర్ణయింపబడ్డాయి. హిందీ కేంద్రీయ సంస్థాన్ వారు లక్ష్మీ కాంతమ్మ రచనలను హిందీలోకి అనువాదం చేశారు. తన తండ్రి పేరు మీద 'మధుర కవి నాళము కృష్ణ రాయ విజ్ఞాన పీఠం' కూడా స్థాపించారు. దాని ద్వారా అనేక మంది కవులను, కళాకారులను సత్కరించారు. భావపురి రచయితల సంఘం ఏర్పాటులోనూ, బాపట్లలో కళాభారతి అనే సాహిత్య సంస్థ మనుగడలోనూ లక్ష్మీకాంతమ్మ గారి తోడ్పాటు ఉంది.

**సంగీత విద్రుమగా:**

ఏడేళ్ళ వయస్సులో ఎవరూ నేర్పకుండానే ఏడు రోజుల వినికిడి వల్ల భైరవి రాగంలోని అటతాళ వర్ణం సుస్వరంగా కాలపై కాలాలలో సునాయాసంగా గానం చేయగల్గిన సంగీత విద్రుమ లక్ష్మీ కాంతమ్మ. తన సోదరుడు నాగేశ్వరరావుతో కలిసి సంగీతం నేర్చుకున్న ఆమె సోదరునితో కలిసి ఆంధ్ర దేశమంతటా అనేక కచేరీలు చేశారు. ఒక రోజు లక్ష్మీ కాంతమ్మ గారు వీణ వాయిస్తూ, పాడుతూ ఉంటే పిలకా గణపతి శాస్త్రి గారు పరవశులై వీధిలో నిలబడిపోయారు. తర్వాత ఇంట్లోకి వచ్చి లక్ష్మీ కాంతం మీద పద్యాలు రాసి ఇచ్చారు. ఆమె వీణ వాయిస్తూ పాడుతూ ఉంటే ఇలాంటి సంఘటనలు తరుచూ జరుగుతూ ఉండేవని ఆమె జీవిత చరిత్ర ద్వారా తెలుస్తోంది. బాపట్ల మ్యూజిక్ సిండికేట్ పేరుతో ఒక సంస్థ ఏర్పాటు చేసి ప్రతినెలా రెండవ శనివారం సంగీత సమావేశాలు, సభలూ నిర్వహించే వారు. ఆకాశవాణిలో పని చేసేటప్పుడు అనేక భక్తి కీర్తనలు రచించి ఆలపించారు. రేడియో కార్యక్రమాలు భక్తి సంగీతంతో ప్రారంభమవ్వాలని 'ఆకాశవాణి సలహా సంఘు సభ్యురాలి'గా ఉన్నప్పుడు లక్ష్మీ కాంతం గారే ప్రతిపాదించారు. ఈ నాటికీ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(3), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

శనివారం నాడు రేడియో కార్యక్రమాలు శ్రీ వేంకటేశ్వర సుప్రభాతంతో ప్రసారం కావడానికి కారణం లక్ష్మీ కాంతం గారి ప్రతిపాదనలే.

**జాతీయోద్యమ కారిణిగా:**

జాతీయోద్యమ కాలంలో 12 సంవత్సరాల వయస్సు నుంచే లక్ష్మీ కాంతం ఉద్రేక పూరిత ఉపన్యాసాలివ్వడంతో పాటు, ఊరేగింపులలో పాల్గొనడం, పికెటింగ్లకు వెళ్ళడం, ఖాదీ వస్త్రాలను అమ్ముతూ హాకింగులు చేయడంతో పాటు కాంగ్రెస్ నాయకుల రహస్య కరపత్రాలను వాళ్ళ నాన్న గారు ఇంగ్లీషు నుండి తెలుగులోకి అనువదించి చెప్తూ ఉంటే తన భాగ్యానికి మురిసిపోతూ రాసిపెట్టేవారు. ఆనాటి సత్యాగ్రహోద్యమంలో రాజమండ్రిలో ఏ ఊరేగింపు జరిగినా లక్ష్మీ కాంతమ్మను ఊరేగింపు మొదట్లో నిలబెట్టి దేశభక్తి గీతాలు పాడించేవారు. ఒకనాటి ఊరేగింపులో లాఠీ చార్జి జరగడంతో అందరూ చెల్లాచెదురైనా తన చేతిలో ఉన్న జెండాను కింద పడెయ్యకుండా పోలీసులను ఎదిరించిన నారీమణి లక్ష్మీ కాంతమ్మ. గాంధీగారి విరాళాల సేకరణలో మహిళల నుంచి బంగారం సేకరించి ఇవ్వడంతో పాటు తన ఎడమచేతి గాజును ఇచ్చి గాంధీ గారి మెప్పును పొందారు. గాంధీగారు ప్రశంసా పూర్వకంగా భుజం మీద తట్టిన స్పర్శతో ఉడతలా పులకరించి పోయిన లక్ష్మీ కాంతమ్మ తన ఎడమ చేతిని గాంధీగారి చెయ్యిగా అందరికీ చూపుతూ పెళ్ళయ్యే వరకు ఆ చేతికి తిరిగి గాజు కూడా తొడగలేదు. లక్ష్మీ కాంతమ్మ చిన్నతనంలో శ్రీ పాద సుబ్రమణ్యశాస్త్రి గారు హిందీ భాషా ప్రచారం వల్ల తెలుగుభాషకు ఎంత అపచారం జరుగుతూ ఉందో ప్రతిరోజూ వివరించడం వల్ల ఆమెకు హిందీ ప్రచారమంటే ఏవగింపు కలిగి హిందీ ప్రచారార్థం రాజమండ్రి వచ్చిన కాకాకలేల్కర్ గారిని కూడా హిందీ ప్రచారం గురించి నిలదీసి, హిందీ పాఠ్యాంశ ప్రణాళికలో ఒక తెలుగు పాఠ్యాంశం కూడా ఉండేటట్లు పాఠ్యప్రణాళికలో మార్పు తెచ్చారు. ఈ విధమైన మాతృభాషాభిమానం వల్లనేనేమో లక్ష్మీ కాంతమ్మ గారు హిందీ, ఇంగ్లీషు వంటి భాషలను పూర్తిగా అధ్యయనం చేయలేకపోయారు.

**అహింసామూర్తిగా:**

అమరావతీ తిరునాళ్ళలో జీవహింస జరుగుతోందని దాన్ని ఎలాగైనా ఆపమని కొందరు కోరగా లక్ష్మీ కాంతమ్మ గర్భవతిగా ఉన్నాకూడా భయపడక అక్కడికి వెళ్ళి జీవాన్ని నరకడానికి ఎత్తిన కత్తి కింద తన తలను పెట్టారు. క్షణం ఆలస్యమైనా ఆమె ప్రాణాలు గాల్లో కలిసేవే. అక్కడ ఉన్నవారు పెద్దగా కేకలు వేసి, ఆమెను పక్కకు లాగేశారు. అంతటి మొండి ధైర్యం లక్ష్మీ కాంతమ్మది. ఎక్కడ ఎవరికి అన్యాయం జరుగుతుందని తెలిసినా దాన్ని ఎదిరించడానికి ముందు వెనక చూసే వారు కాదు. రామచంద్ర రావు లాంటి ఉద్యమ కారులకు సహాయం చెయ్యడంలోనూ, 1977లో ఆంధ్రరాష్ట్రంలో ప్రళయం సంభవించినప్పుడు చేపట్టిన కార్యక్రమాలలోనూ, వలసాంధ్రులకు ఆంధ్రమహాసభ సహాయ సహకారాలు అందించాలనే తీర్మానం నెగ్గడంలోనూ ఆ తెగువే మనకు కన్పిస్తుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(3), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**మహిళాభ్యుదయ వాదిగా**

మహిళగా తాను ఏనాడూ వివక్ష నెదుర్కోక పోయినా లక్ష్మీ కాంతమ్మ మహిళాభ్యున్నతి కోసం బాపట్లలో మహిళా సంఘాన్ని స్థాపించారు. అఖిల భారత రచయిత్రుల సదస్సుతో పాటు, ఆంధ్ర దేశమంతటా పర్యటించి అనేక చోట్ల మహిళా సంఘాలు స్థాపించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహిళా సభాధ్యక్షురాలిగా కూడా కొంతకాలం పని చేశారు. బాపట్లలో కనపర్తి వరలక్ష్మమ్మతో కలిసి స్త్రీలు అన్ని రంగాలలో ముందుండాలని, అన్ని విద్యలూ అభ్యసించాలని, స్త్రీ అభ్యున్నతి కోసం స్త్రీ హితైషిణీ మండలి ద్వారా పాటు పడ్డారు. స్త్రీ అభివృద్ధికి విద్యే మూలమని భావించిన ఆమె ఎంబ్రాయిడరీ కుట్టుపనితో పాటు ఈత, గుర్రపు స్వారీ, కర్రసాము, కత్తిసాము వంటి విద్యలన్నీ చిన్నతనంలోనే అభ్యసించారు.

కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యురాలిగా ఉన్నప్పుడు అఖిల భారత స్థాయిలో మహిళా సాహిత్య అకాడమీని ఏర్పాటు చేయమని అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ దగ్గరకు కూడా వెళ్ళారు. అది వీలుకాక పోయినా తర్వాత ఆంధ్ర రచయిత్రుల సలహా సంఘాన్ని సాహిత్య అకాడమీకి అనుబంధంగా ఏర్పాటు చేశారు. దీని ద్వారా అనేక సభలు, సమావేశాలు నిర్వహించారు. ఈమెకు సంప్రదాయంపైనే మక్కువ, సనాతనం పైనే మోజు. రాజమహేంద్ర వరంలో జరిగిన ఆంధ్రరాష్ట్ర మహిళా సభలో డైవోర్సు కావాలని కొందరు తీర్మానం పెడితే, భారతీయ మహిళా సంస్కృతికి అది విరుద్ధమని మహోపన్యాసం చేసి విడాకుల బిల్లు నెగ్గకుండా చేయడం సంప్రదాయం పట్ల మక్కువతోనే. దివాకర్ల వేంకటావధాని గారి విజ్ఞాన సర్వస్వ గ్రంథాల్లో మూడవదైన 'విశ్వసాహితి' సంపుటాన్ని తయారు చేస్తున్నారని విని లక్ష్మీ కాంతమ్మ వారింటికి వెళ్ళి విశ్వసాహితి సంపుటంలో మహిళల సాహిత్య కృషికి కూడా స్థానం కల్పించారు.

**ధర్మప్రచార భారతిగా:**

హిందూమతం స్త్రీల ప్రాచీన సదాచార సంపత్తి వలనే నేటి వరకూ సజీవంగా ఉంది. స్త్రీలకు అధిక ప్రాధాన్యతనివ్వడం వల్లనే హిందూధర్మం పురోగమిస్తుందని భావించే లక్ష్మీ కాంతమ్మ సంప్రదాయాన్నే సమర్థిస్తూ ఉపన్యాసాలిచ్చేవారు. విశ్వ హిందూపరిషత్ సభ్యురాలైన లక్ష్మీ కాంతమ్మ 'ధర్మ ప్రచార భారతి' అనే బిరుదు కూడా పొందారు. విశ్వధర్మ పరిషత్ గౌరవాధ్యక్షురాలిగా కూడా ఉన్నారు. భగవద్గీతలోని కర్మయోగం గురించి ఉపన్యసించి అభినవ వివేకానంద అని ప్రశంసింపబడ్డారు.

**గృహిణిగా:**

సాధారణంగా సాహిత్య రంగానికి చెందిన స్త్రీలు గృహకార్యకలాపాలు సక్రమంగా నిర్వహించలేరనే అపప్రథ ఉంది. దానికి అతీతురాలు లక్ష్మీ కాంతమ్మ. ఇన్ని కార్యక్రమాలు చేపడుతూనే గృహిణిగా కూడా తన బాధ్యతలు సంపూర్ణంగా నిర్వహించారు. పెళ్ళికాగానే చదువు మాన్పించమని తమ ఇంట్లో వాళ్ళు చెప్పినా వినకుండా, పరీక్షల సమయానికి మూడు నెలల గర్భవతిగా ఉన్న భార్యను ధైర్యంగా పరీక్ష రాయమని ప్రోత్సహించిన హయగ్రీవ గుప్త గారు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(3), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

లక్ష్మీకాంతం భర్త. బహు సంతానవతియై కూడ సునాయాసంగా అన్ని కార్యకలాపాలూ నిర్వహించే లక్ష్మీ కాంతమ్మకు అడ్డు చెప్పే అవసరం గుప్తగారికి ఏనాడూ రాలేదు.

జలపాత సదృశమైన అనర్గళ వాగ్ధోరణితో వేల మందిని మంత్రముగ్ధులను చేసే లక్ష్మీ కాంతమ్మ గృహిణిగా మామూలు స్త్రీలాగే వంట చేయడం, చెరగడం, విసరటం, దంచడం వంటి పనులూ సునాయాసంగా చేసేవారు. జర్మనీ పర్యటనకు వెళ్ళినప్పుడు రూబెన్, హాబరు వంటి విదేశీ పండితుల చేత కూడా లక్ష్మీ కాంతమ్మ ప్రశంశలు పొందారు. బొడ్డుపల్లి పురుషోత్తం, భద్రిరాజు కృష్ణమూర్తి వంటివారు కూడా ఆమె ఉపన్యాసాలకు ప్రభావితులైన వారే. "చిన్నప్పుడే జాతీయోద్యమంలో పని చేసిన ఈమె పంచములకు దేవాలయ ప్రవేశం కలుగక పూర్వమే తన నామదేయంలో వర్గపంచమ ప్రవేశాన్ని కలిగించారు. అందుకే మనమంతా 'లక్ష్మీ కాంతమ్మ' అని రాస్తే తను మాత్రం 'లక్ష్మీ కాన్తమ్మ' అని రాసుకుంటారు. ఇది గమనించదగ్గ విషయం" అని అంటారు ఆరుద్ర. 'సంగీత సాహిత్యాది కళలలోనే కాక సేవా కార్యక్రమాల్లో కూడా నిపుణురాలు లక్ష్మీ కాంతమ్మ' అని ఎందరి చేతో ప్రశంసింపబడ్డ సకల 'కళాప్రపూర్ణ' డా॥ ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ.

**ఉపయుక్త గ్రంథ సూచి**

1. సమగ్రాంధ్ర సాహిత్యం (1989) - ఆరుద్ర, ప్రజా శక్తి బుక్ హౌస్, కారల్ మార్క్స్ రోడ్, విజయవాడ.
2. భారతీయ సాహిత్య నిర్మాతలు ఊటుకూరి లక్ష్మీ కాన్తమ్మ (2017) - సి. భవానీ దేవి, సాహిత్య అకాడెమీ ప్రచురణలు, న్యూ ఢిల్లీ.
3. డాక్టర్ లక్ష్మీ కాంతమ్మ సంస్కృతి (1997) - (సంపా) డా. బొడ్డుపల్లి పురుషోత్తం, డా. వెలగా వెంకటప్పయ్య, కోకా విమల కుమారి, ఊటుకూరి సుహాసిని, డాన్ బాస్కో ప్రెస్, రింగ్ రోడ్డు, గుంటూరు - 7.